

# వాహనాలపై స్టిక్కరింగ్... ఎస్ఐ సీరియస్

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 23 మంగళవారం సంపుటి : 28 సంచిక : 175

## ఆటో డ్రైవర్లు సరైన పత్రాలతో పాటు నిబంధనలు పాటించాలి

**- డిఎస్పీ బాల సుందరరావు**



అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఆటో నడిపే ప్రతీ ఒక్కరూ తప్పకుండా వాహన పత్రలతో పాటు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి అని మార్కాపురం డీఎస్పీ బాల సుందరరావు స్పష్టం చేశారు. అధిక మొత్తంలో చార్జీల రేట్లు వసూలు చేయకూడదని,చేసిన ఎడల కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. యూనిఫాం తప్పనిసరిగా ఉండాలని,ట్రాఫిక్ అంతరాయం లేకుండా వాహనాలు నడపాలి అని సూచించారు. అంతేగాక మద్యం తాగి వాహనాలు నడపకూడదని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని హెచ్చరించారు.

## సచివాలయం సిబ్బంది సమయ పాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు

**- డియల్డీఓ సాయికుమార్**



అగ్ని న్యూస్,మార్కాపురం: సచివాలయంలో పనిచేసే సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, లేకుంటే వారిపై శాఖా పరమైన చీరలు తీసుకుంటామని మార్కాపురం డి ఎల్ డి ఓ సాయికుమార్ హెచ్చరించారు. ఆయన తన కార్యాలయంలో సోమవారం అగ్ని ప్రతినిధితో మాట్లాడుతూ పలు సచివాలయాల్లో సిబ్బంది సమయానికి సచివాలయానికి రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిపై దృష్టి సారించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేసేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఈ వారం మొత్తంసచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నేతృత్వంలో గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి పై దృష్టి సారించాలని, డ్రై డే ని నిక్కచ్చిగా నిర్వహించాలని సూచించారు. పారిశుధ్యం లోపిస్తే దానికి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ముగ్గురు ఉపాధ్యాయులు..143 మంది విద్యార్థులు..!!



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం : మండలలోని గంజివారిపల్లె గ్రామం లో ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివుతున్న విద్యార్థులు 143 మంది ఉన్నారు .. పదో తరగతిలో 19 మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయులు మాత్రం లేరు .. కేవలం

2లో

## పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

**- పలువురికి గాయాలు**




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని తిప్పాయపాలెం గ్రామ సమీపంలో ఓ కారు అదుపు తప్పి బోల్తాపడంతో పలువురికి గాయాలైన సంఘటన సోమవారం జరిగింది.కంభం నుండి మార్కాపురం వైపు వెళుతున్న కారు తిప్పాయపాలెం సమీపంలోకి రాగానే ప్రమాదవశాత్తు .

2లో

## వాహనాలపై స్టిక్కరింగ్... ఎస్ఐ సీరియస్

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, పొదిలి: వాహనాల నెంబర్ ప్లేట్ల పై చిత్రమైన స్టిక్కరింగ్ వేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు అని పొదిలి ఎస్ఐ జి కోటయ్య వాహనదారులను హెచ్చరించారు పొదిలి, మార్కాపురం అడ్డ రోడ్లో వాహనాల నెంబర్ ప్లేట్ల పై విచిత్రమైన స్టిక్కరింగ్ లను ఆయన దగ్గరుండి తొలగించారు. అనంతరం వాహనాలు తనిఖీ చేసి రోడ్డు ప్రమాదాలపై విశ్వనాథపురం సెంటర్లోని ఆటోస్టాండ్ లో డ్రైవర్లకి అవగాహన కల్పించి ఆటోలో పరిమితి నుంచి ఎవరైనా ఎక్కువ మంది ప్రయాణం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

**మొదటి పేజీ తరువాయి**

పొలాల్లోకి వెళ్ళింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న రాచర్ల మండలంచోళ వీడు పంచాయతీ సర్పంచ్ గోతం వెంకటనారాయణ గాయపడ్డ వారిని అంబులెన్స్ సహాయంతో మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ వారు ఎవరు ఏమిటి ఎక్కడ నుండి ఎక్కడికి వెళ్తున్నారు అనే సమాచారం పూర్తిగా తెలియ రాలేదు.

## ముగ్గురు ఉపాధ్యాయులు..143 మంది విద్యార్థులు..!!

**మొదటి పేజీ తరువాయి**

తెలుగు,హిందీ, గణితం ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. మిగతా సబ్జెక్టులు పిఎస్,ఎన్ఎస్,సోషల్,బయాలజీ, పిడిలకి ఉపాధ్యాయులు లేరు. దీంతో అన్ని సబ్జెక్టులు ముగ్గురు టీచర్లే బోధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటుగా అక్కడ విద్యార్థిని విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం లేదు. వాడుక నీరు లేకపోవటంతో విద్యార్థులు, విద్యార్థినిలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూసి చదువుకునే సౌకర్యాన్ని పిల్లల కి కల్పించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## కూలేట్టున్న ప్రహరీగోడ




మార్కాపురం: పట్టణంలోని నాలుగో వార్డు లోని అక్కమ్మ బావి వద్ద ప్రహరీ గోడ ప్రమాదకర పరిస్థితిలో ఉంది. ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఏ క్షణమైనా గోడ కూలే పరిస్థితి ఉంది. సెలవు దినాల్లో నిత్యం చిన్నారులు ఆ ప్రాంతంలో ఆటలు ఆడుకుంటూ ఉంటారు. మున్సిపల్ అధికారులు స్పందించి ప్రస్తుత గోడను కూల్చి వేసి కొత్తది నిర్మించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా బస్టాండ్ కూడా లేని పరిస్థితి ప్రయాణికులు బస్సు షెల్టర్ లేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తొందరగా బస్సు షెల్టర్ ఏర్పాటు చేయవలసిందిగా బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్ డిమాండ్ చేశారు.

## కంపు కొడుతున్న వీధి



**- పంచాయతీ కార్యాలయం పక్కనే..!**

అగ్ని న్యూస్,గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలో గల పెద్ద కూరగాయల మార్కెట్ స్థానిక అంబేద్కర్ వద్ద నుంచి షాదీ ఖానా వరకు చెత్తాచెదారంతో మలమూత్ర విసర్జన చేయడంతో వీధి మొత్తం అపరిశుభ్రంగా మారింది. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ వ్యాధులు కూడా ఎక్కువ ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు వివిధ రకాల జ్వరాలతో బాధపడుతున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి ఈ ప్రాంతాన్ని శుభ్రం చేసి శానిటేషన్ చేయవలసిందిగా ప్రజలూ కోరుచున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రైతులకు పంట సాగు హక్కు పత్రంపై అవగాహన



అగ్ని న్యూస్, కొనకనమిట్ల: రైతుల పంట సాగు హక్కు పత్రం విషయంపై గొట్ల గట్టు రైతు సేవ కేంద్రం నందు సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సదరు సమావేశము నందు కౌలు రైతులకు, గ్రామ ప్రజలకు తగు సూచనలు చేశారు.కౌలు కార్డు పొందిన వారు బ్యాంకు నందు రుణాలు పొందవచ్చని, ఎస్టి, ఎస్సి,బిసి కులమునకు చెందిన కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం వర్తించనని, ప్రభుత్వం వారు పంపిణీ చేయుచున్న విత్తనాలు సబ్సిడీ ద్వారా కౌలు రైతులు పొందవచ్చని, సదరు కౌలు రైతులు ప్రకృతి, అతివృష్టి అనావృష్టి వలన ప్రభుత్వం వారు నష్టపరిహారము మంజూరు చేసే సమయంలో సదరు కౌలు రైతులకు కౌలు కార్డులు పొందిన వ్యక్తులకు సదరు పంటపై నష్టపరిహారము పొందవచ్చని తెలిపారు.ఇంకా ప్రభుత్వం నుంచి వచ్చు పురుగుమందులు కానీ బలం మందులు కానీ పొందే అవకాశం ఉందని రైతులకు సూచనలు చేశారు. సదరు కౌలు కార్డు అసైన్మెంట్ భూములకు ఇచ్చుటకు వీలుపడదని తండ్రి తల్లి నుంచి వచ్చిన భూములు కుమారులకు, రక్తసంబంధీకులకు కౌలు కార్డు ఇచ్చుటకు వీలుపడదని సమావేశంలో తెలియజేయడమైనది. సదరు సమావేశమునకు గొట్లగట్టు గ్రామ సర్పంచి పెరికే సుఖదేవ్, గ్రామ పెద్దలు పరిటాల సుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి కే ప్రసన్న రంగలక్ష్మి, గ్రామ రెవెన్యూ అధికారి ఎం.ఎన్.వి దిలీప్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు డి ఖాదర్బాషా, గ్రామ రైతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## తర్లుపాడు మండలం లో పర్యటించిన మార్కాపురం ఎంపీడీవో

### - పారిశుద్ధ్యం పరిశీలన



అగ్ని న్యూస్,మార్కాపురం: తోట చందన తర్లుపాడు మండలంలోని గానుగ పెంట , తుమ్మలచెరువు, తాడివారిపల్లె గ్రామాల్లో పర్యటించి అంగన్వాడీ సెంటర్, స్కూల్ ఇతర ప్రభుత్వ భవనాలు, ఇళ్లలో పారిశుద్ధ్య సౌకర్యాలు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు.తర్లుపాడు లో ఓ డి ఎఫ్ గ్రామ పరిశీలనకు ధృవీకరణ అధికారి గా యం పి డి ఓ చందన ను నియమించారు. కార్యక్రమంలో ఏ పి యం మార్కాపురం రమేశ్ బాబు, మండల సమన్వయకర్త శేషాద్రి నాయుడు, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.



## పాఠ్యాంశ బోధనలో టి ఎల్ ఏం చాలా ఆవశ్యకం

### - యం ఈ ఓ పి. ఆంజనేయులు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: మండలంలోని అన్ని పాఠశాలల్లో శిక్షా సప్తాహ (విద్యా వారోత్సవాలు) లో భాగంగా మొదటిరోజు టి ఎల్ ఏం చక్కగా ప్రదర్శించారని యం ఈ ఓ పి ఆంజనేయులు తెలిపారు. జడ్ పి హెచ్ ఎస్ వై పాలెం నందు ప్రధానోపాధ్యాయులు పిచ్చిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరై పాఠ్యాంశ బోధన ,సులభంగా బోధనకు , విద్యార్థులకు సులభంగా అర్థం కావటానికి టి ఎల్ ఏం చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు.లెక్చరర్ మెథడ్ లో చెప్పటం కంటే , కృత్యాధారితంగా బోధన జరుపుచున్నపుడు విద్యార్థులు కూడా కృత్యాలలో ఉత్సాహంగా పాల్గొని బాగా అవగాహన చేసుకునే అవకాశం వుంటుందన్నారు.టి ఎల్ ఏం అంటే కేవలం పాఠ్యాంశాలలో ఇచ్చిన చిత్రాలు మాత్రమే కాదనీ , మనకు నిత్య జీవితానికి అందుబాటులో వుండే ఏ వస్తువుల నైనా సందర్భోచితంగా ఉపయోగించు కోవాలనీ లో కాస్ట్ నో కాస్ట్ టి ఎల్ ఏం తయారు చేసుకోవాలని పిలుపునిచ్చారు. యం ఈ ఓ 2 మల్లూ నాయక్ మాట్లాడుతూ టి ఎల్ ఏం చాలా ముఖ్యపాత్ర పోషిస్తుందనీ, టి ఎల్ ఏం ఏర్పాటు చేసుకోవటం ఉపాధ్యాయుని ప్రథమ కర్తవ్యం కావాలన్నారు.టి ఎల్ ఏం ఏర్పాటు చేసుకోవడమంటేదానిని ఉపయోగించినపుడే టి ఎల్ ఏం మేళా సార్ధకత అవుతుందన్నారు.పాఠశాలలో తయారు చేసిన టి ఎల్ ఏం లు పీడన పరికరం ,తెలుగు నిఘంటువులు , సి డబ్ల్యు ఎస్ ఏం విద్యార్థుల పరికరాలు , ఆలోచింపచేసే ఛార్టులు చక్కగా వున్నాయని పాఠశాల సిబ్బందిని అభినందించారు.మండలంలోని బి సి వై పాలెం,సి పాలెం పాఠశాలలో యం ఈ ఓ ఆంజనేయులు పాల్గొని కార్యక్రమాలు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. చిన్నారులు చిన్న చిన్న రాళ్లతో అక్షరాలు , అంకెలు రాయటం , టి ఎల్ ఏం ఉపయోగించి జీవ వ్యవస్థలు వివరించిన తీరు ఆకట్టుకున్నాయి.మండలంలో అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు చక్కని టి ఎల్ ఏం మేళా , కృత్యాలు చేయించటం జరిగిందనీ అందరినీ అభినందించారు.యం ఈ ఓలతో పాటు హెచ్ యం లు పిచ్చీరావు, జిడ్డు వెంకటేశ్వర్లు, లక్ష్మీ , సి ఆర్ యం టి లు మూర్తి, కోటేశ్వరరావు , ఉపాధ్యాయులు శేషారావు , శాకమూరి శ్రీనివాసులు ,సాధిక్, పోలమ్మ , ఈశ్వరమ్మ , మేరీ జయజోన్స్, రత్నయ్య , మహేశ్వరి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## దివ్యాంగునికి శ్రవణ యంత్రం అందజేసిన కలెక్టర్

అగ్ని న్యూస్, ఒంగోలు (జూలై 22 ): ఒంగోలు నందు సోమవారం గ్రీవెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగ బాలునికి శ్రవణ యంత్రమును కలెక్టర్ తమిమ్ అన్సారియా అందజేశారు. మద్దిపాడు మండలం కీర్తిపాడుకు చెందిన మొంద్రు హరినాథ్ పద్మల కుమారుడు స్టీవెన్ (13)పుట్టుకతో వినపడని సమస్యతో బాధపడుతున్నాడు.ఈ సమస్య దైనందిన జీవితంతో పాటు విద్యాభ్యాసానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని స్టీవెన్ తల్లి పద్మావతి గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ కి విన్నవించుకున్నారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ దరఖాస్తు దారునికి శ్రవణ యంత్రం మంజూరు చేయాల్సిందిగా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. దీనితో ఆ శాఖ సహాయ సంచాలకులు జి అర్చన ఆధ్వర్యంలో సిబ్బంది శ్రవణ యంత్రమును సమకూర్చారు. ఈ శ్రవణ యంత్రమును కలెక్టర్ అన్సారియా, గ్రీవెన్స్ హాల్లో బాలునికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలుడు స్టీవెన్ బాగోగులను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ల పై పిచ్చి రాతలు ఉంటే...

### - వాహన చోదకులకు సీఐ హెచ్చరిక



అగ్ని న్యూస్, కంభం: మీ యొక్క మోటార్ సైకిల్,ఆటో, కార్ ల మీద ఆర్టీఓ ఇచ్చిన నంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నంబర్ ప్లేట్స్ వాడకూడదని, నంబర్ ప్లేట్స్ కనపడకుండా ఎలాంటి గుర్తులు గాని, చిహ్నాలు గాని ఇతరుల తాలుకా అని రాయకూడదని అలా ఉంటే కేసు నమోదు చేస్తామని కంభం సీఐ రామ కోటయ్య తెలిపారు. ఆయన సోమవారం మీడియా తో మాట్లాడుతూ మద్యం త్రాగి వాహనాలు నడుపరాదని,మోటార్ సైకిల్ మీద ఇద్దరికి మించి ప్రయాణించకూడదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని అలాగే రాష్ డ్రైవింగ్ చేయరాదని సూచించారు.మోటార్ సైకిల్ నడుపు వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెనని అన్నారు.వాహనాలు అన్ని నిర్ణిత పార్కింగ్ ప్రదేశాలందు నిలుపదల చేయాలని, ట్రాఫిక్ కు గాని ఇతరుల కు గాని అంతరాయం కలిగించ కూడదన్నారు.వ్యాపారస్తులు తమ షాప్ ల ముందు రోడ్ మీద పార్కింగ్ చేపించకూడదని, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే విదంగా వాహనాలను ఉంచరాదని పేర్కొన్నారు.మాదకద్రవ్యాలు సేవించరాదని, ప్రోత్సహించారాదని హెచ్చరించారు.పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు గురించి సమాచారం తెలిసిన యెడల మీ ఎస్ఐ లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండి ఫోన్ లలో వచ్చే లింక్ లు ఓపెన్ చేయకూడదని, ఓటీపి లు ఇతరులకు చెప్పకూడదని సూచించారు.తక్కువ డబ్బులు పెట్టి ఎక్కువగ సంపాదించాలని ఆశ తో సైబర్ నేరస్తులు పంపించే లింక్ లను ఓపెన్ చేయరాదన్నారు.ఎవరైనా మీ వద్ద కు వచ్చి డబ్బులు కడితే ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పినచో అట్టి వాటిని నమ్మవద్దు అని ,అట్టి వారి గురించి పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు.సోషల్ మీడియా ద్వార ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు అయితే, అంటే ఒక వ్యక్తి ని గాని, ఒక వర్గాన్ని, ఒక పార్టిని గాని కించపరిచే విదముగా మెసేజి లు, ఫోటోలు లేదా ఒకరిని రెచ్చుగోట్టే విదమైన పోస్ట్ లు చేసినట్లు అయితే అలాంటి వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాట్సాప్ గ్రూప్ లలో ఇలాంటి పోస్ట్ లు చేసినట్లు అయితే సదరు గ్రూప్ అడ్మిన్ పై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## వాహన చోదకులు నిబంధనలు పాటించాలి

### - సిఐ ఆవుల వెంకటేశ్వర్లు



అగ్ని న్యూస్,మార్కాపురం: సర్కిల్ పరిధిలోని వాహన చోదకులు నిబంధనలు పాటించాలి అని, లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ఆవుల వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు.మీ యొక్క మోటార్ సైకిల్,ఆటో,కార్ ల మీద ఆర్టీఓ ఇచ్చినటువంటినంబర్ ప్లేట్ తప్ప మరి ఏ ఇతర నంబర్ ప్లేట్స్ వాడకూడదు. నంబర్ ప్లేట్స్ కనపడకుండా ఎలాంటి గుర్తులు గాని, చిహ్నాలు గాని ఇతరుల తాలుకా అని రాయకూడదు అనిఅన్నారు.మద్యం త్రాగి వాహనాలు నడుపరాదని,మోటార్ సైకిల్ మీద ఇద్దరకు మించి ప్రయాణించకూడదు అని అన్నారు.రాష్ డ్రైవింగ్ చేయరాదు. మోటార్ సైకిల్ నడుపు వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలెను.వాహనాలు అన్ని ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పెట్టుకోవాలి.వ్యాపారస్తులు తమ షాప్ ల ముందు,రోడ్ మీద పార్కింగ్ చేపించకూడదు.పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు గురించి సమాచారం తెలిసిన యెడల ఈ క్రింది నంబర్ లకు తెలుపగలరని సూచించారు.సెబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండి ఫోన్ లలో వచ్చే లింక్ లు ఓపెన్ చేయకూడదు మరియు ఓటీపీ లు ఇతరులకు చెప్పకూడదు అన్నారు.కొంత మంది ఉద్యోగాలు ఇప్పిస్తామని కొన్ని ఆఫిసుల్లో తెలిసిన వారున్నారని డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారు అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి అని అన్నారు.

## క్రికెట్ పోటీల్లో విజేత తిమ్మాపురం జట్టు



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (జూలై 22): ఆటలు పోటీలు మంచి ఉల్లాసమిస్తుందని దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి తెలిపారు.సోమవారం మండలంలోని కడప రాజు పల్లెదివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్కడప రాజుపల్లె వర్సెస్ తిమ్మాపురం జట్టుకు జరుగగా, తిమ్మాపురం జట్టుకు అంజి నాయుడు కెప్టెన్ గా వ్యవహరించారు తిమ్మాపురం జట్లు ఫైనల్ మ్యాచ్లో మొదటి బ్యాటింగ్ చేసి,10 ఓవర్ల లో ఏడు వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది. షేక్ ముఫీద్ 40 పరుగులు చేయగా శ్రీకాంత్ 22 పరుగులు చేశాడు. అనంతరం బ్యాటింగ్ దిగిన కడప రాజుపల్లి జట్టు 10 ఓవర్లకే మూడు వికెట్లు కోల్పోయి 78 పరుగులు చేయగా, 24 పరుగుల తేడాతో తిమ్మాపురం జట్టు ఘనవిజయం సాధించింది. మొదటి బహుమతి తిమ్మాపురం జట్టు కి30 వేల రూపాయలు, రెండో బహుమతి కడప రాజు పల్లి క్రికెట్ జట్టు 20,000, మూడో బహుమతికి దోర్నాల ఏబీఎన్ పాలెం 10, 000 జట్లకు గంట వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీవైస్ ఎంపీపీ ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, దోర్నాల సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, చిన్న గుడిపాడు సర్పంచి వల్లపునేని పవన్ కుమార్, జమ్మిదోర్నాల సర్పంచి వెంకటరామయ్య, క్రికెట్ అభిమానులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని క్రికెట్ తిలకరించారు.


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS
INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt)
A.P - 523316)
www.kamalaeducation.org


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with
NAAC
ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)